# కాంతికిరణం

## గంటి వెంకటరమణ



పందిరి మంచం తెల్లని మల్లెపూలను కప్పుకుంది. పెంటువావన గది నిండా ఘుప్పుమంటోంది. అగర వత్తుల పొగతో, అత్తరూ, పూవుల పరిమళాలతో దేదీప్యమానంగా వెలిగే దీపాలతో దేవేంద్ర భవనంలా వుంది నవ వధువు శ్యామలకోసం అలంకరించిన గది. రాజారవు మంచానికి వెనక్కు వాలి మెత్తని పరుపుమీద మృదువుగా కాలితో తాళం వేస్తూ సన్నని రాగాలాపనలో గీతాన్ని గుర్తుకు తెచ్చుకుంటున్నాడు. అతనికి యిది రెండో రాత్రి జీవితంలో. అయినా ఎటువంటి పులకింపూ కలగడం లేదు రాగానికీ, మనసుకీ యెక్కడా పొత్తు కుదరడం లేదు. వుత్తర దక్షిణ ధ్రువాల్లా రెండూ చెరో దారినా లేపరేపి కొట్టుకుంటున్నాయి. నూనె దీపాలే అయినా అతని ప్రాణానికి కంచు కాగడాల్లా కళ్లల్లో దూరి భగ్గుమనిపిస్తున్నాయి. పక్కనే చిన్న మ్యాటల్ మీద రకరకాల తినుబండారాలూ, పానీయాలూ అమర్చి తనకువున్న రాజసానికి యెటువంటి ఆనందమూ కలిగించడం లేదు యీ రెండో అత్తవారు. తినవంటే కాగి చల్లారిన పాలు. కానీ............ కానీ శ్యామల పొంగే యవ్వనంలో తన జీవిత ప్రాంగణంలో అడుగుపెడుతోంది. తనకు యిప్పుడు........ యిప్పుడు పెళ్ళియేమిటి? యిది తనకు పుట్టిన బుద్ధేనా? కాదు...... తన చుట్టూ తనని ప్రతి ఘడియా పరికిస్తున్న యీ సంఘానిది యీ ప్రోద్బలం. 'అందాకు యిరవై ఏండ్ల ఆడపిల్ల గొంతు కోస్తావా?' చిత్రంగా పరిహాసం పుట్టించింది మనసు. సిగ్గుతో చితికిపోలేదు రాజారావు. ఛాతీమీద చేయి వేసుకుని తలెత్తుకుని సనసారా నవ్వుకున్నాడు.

కోరికలు కోటలు దాటుతూంటే ఆ కోటలను చేరుకోలేక అన్యాయం అయిపోతున్న ఆడపిల్లల్ని ఎంతమందిని ఎరుగడు తన నలభై సంవత్సరాల జీవితంలో. తన దగ్గరికి పాఠం చెప్పుకోవడానికి ఎంతో మంది పిల్లలు వచ్చేవాళ్ళు. అలాంటి వాళ్ళలో కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. కొందరు నామరూపాలు లేకుండా మట్టిలో కొట్టుకుపోయారు ఇందుకు......... ఇందుకు కారణం అంతస్థులు కొంత అయితే కట్నాలు మరి కొంత కారణం అయ్యాయి.

ఈసారి రజారావు మనసు కుంగిపోలేదు. 'ఇది త్యాగం కాదు స్వార్థం. పొంగే రక్తంతో తనను తాను అర్పించుకుంటున్న పిల్లమీద నీకు సానుభూతి ఎందుకు వుంటుంది?'

తల అడ్డంగా వదిలించాడు రాజారావు. 'కాదు' నేను అలాంటి వాడిని కాను. నా అన్నపూర్ణని...... నేను పెద్ద సెంటిమెంటలిస్టునే అయినా కానీ కట్నం లేకుండా పెళ్ళి చేసుకున్నాను మళ్ళా దీనికి 'ప్రేమ' అని పేరుపెడితే ఒప్పుకోలేను. నేను పెళ్ళి చేసుకున్నాకే ప్రాణం పెట్టాను. అన్నపూర్ణని ఆరేళ్ళు కళ్ళల్లో నింపుకున్నాను. ఆ కళ్ళని భగవంతుడు పొడిచేశాడు, ఆధారంగా చిన్న గుడ్డి దీపాన్ని అంతరాళాల్లో వెలిగించి. రాజారావు కళ్ళు చెమ్మగిల్లాయి. పన్నెండేళ్ళ రామం అతని మెదడులో గిరగిరా తిరుగుతున్నాడు. వచ్చీరాని మాటలతో వున్న యేళ్ళకి ఆరేళ్ళు తక్కువగా మానసిక వయసు పెంచుకుని. వాడికోసమే యిన్నేళ్ళూ తను పెళ్లి పేరు తలపెట్టలేదు. వాడి చూపుల్లో, నడకలో ప్రతికదలికలో అన్నపూర్ణ ప్రత్యక్షం కాగానే తను తాత్కాలికంగా కలుగుతున్న 'వివాహం' అనే అభిప్రాయాన్ని పూర్తిగా తుడిచేసుకున్నాడు. పన్నెళ్ళకి వాడు మెంటల్ హాస్పటల్ నించి యింటికి రాగానే ఆలంబన లేని తన జీవితానికి ఓ తోడు కావాలని, ఆ తోడు తన జీవితం పొడుగునా నీడలా వెంటాడినా లేకపోయినా స్త్రీలో సహజ సిద్ధంగా పెరిగే మాతృప్రేమకు తన కొడుకు రామం పెట్టిపుట్టాలని మాత్రమే తను కోరుకున్నాడు. బి.యస్.సి పాసైన శ్యామల కుటుంబానికి భారం అయిపోతే ఆమె తల్లిదండ్రులు తనని అడిగినప్పుడు శ్యామలని కలుసుకున్నాడు.

ఆ రోజు........

'మీవాళ్ళు నీ గురించి పడుతున్న బాధని గ్రహించాను. నీకూ తెలుసు వాళ్ళ అభిప్రాయం. నేను ఒకటి, రెండేళ్ళు తక్కువగా నలభైలో పడేవాడిని. నన్ను చేసుకోవడం నీకు యిష్టమో, కాదో తెలుసుకోవలసిన బాధ్యత నామీద వుంది. ఇందుకు నువ్వు

అలా అర్థం చేసుకుంది. తన దురదృష్టమో, అదృష్టమో తేల్చుకోలేని స్థితిలో నిరాశగా నవ్వుకుంది. అన్ని విధాల రామం జీవితంలో గడిచిన ఎనిమిది నెలలలో వారధిలా నిలుచున్నా 'విధి'కి మాత్రం కట్టలేక పోయాడు యినుప గోడల్ని. శ్యామల తల్లి వచ్చింది. రాజారావుకి రెండోసారి జరుగుతున్న సన్నాహాలే కావచ్చు. శ్యామలకి ప్రతీది మొదటిసారి చేసుకే. ఏడో నెలన గాజులు పెట్టించి పూలో్ల ముత్తైదువల్ని పిలిచే యేర్పాటు రాజారావు యింట్లోనే జరిగాయి. పిన్నికి అన్నిరకాల సహా మతులు యెందుకు వస్తున్నాయో అర్థంకాలేదు రామానికి. 'అది' అంటే పిన్ని తల్లి వచ్చి దీన్ని అంటే శ్యామలని సింగారిస్తోందని మాత్రం గ్రహించాడు.

'నీకు తమ్ముడు పుడతాడు. మీ పిన్నికి పుట్టే పిల్లాడిని మాకు యిస్తావా?' పేరంటానికి వచ్చిన ఆవిడ ఎవరో గొప్పగ అంది. ఎంతైనా గొప్పింటి

## కాంతికిరణం

బిడ్డ రామాన్ని ఏదోరకంగా పలకరించి ఊరునేరి వేద్దాం అనుకుని.

రామం కళ్ళు చిన్నవి అయిపోయి కనుబొమ్మలు ముడుచుకు పోయాయి. "పిన్నిని కూడా తీసుకోకి...... అదేం వద్దు......" గట్టిగా అరిచి యినకలో ఆడుకుంటూ ఆ మట్టిని చేతుల్నిండా పోసుకున్నాడు. రాజారావు మానసికంగా మరీ కృంగిపోయాడు.

ఆ రాత్రి అదేమాట అన్నాడు రామం గురించి. శ్యామల కంట తడి పెట్టింది: "నన్ను మీరు అపార్థం చేసుకోకండి. చచ్చిపోయిన అక్కయ్య ఆత్మకుశాంతి కావాలంటే వాడు యీ యింట్లోనే మన యిద్దరి మధ్యా వుండక తప్పదు. నా కోసం వాడిని దూరం చేసుకోవడంలో మీరు త్యాగం యేమాత్రం చేయడం లేదు. మీ స్వార్థం కోసం ఒక అమాయకుడిని చిత్రవధ చేస్తున్నారని అనుకుంటున్నాను. కాలం కలిసి రావాలి! యింతకన్నా మీకు నేనేం చెప్పగలను. నేను ఎందుకు బాధ పడుతున్నానంటే......" శ్యామల గొంతులో నీళ్లు గిరగిర లాడాయి. "అక్కయ్య పోయి మిమ్మల్ని యేకాకిని చేసింది. భగవంతుడు మీకు చూపించిన ఈ దారిలో కొంచెం కాంతిసంతం అయిన దీపం వుండి వుంటే మీరు యెంత తృప్తి పొందేవారు? మీరు చేసుకున్న పాపం యేమిటో యిప్పుడే అనుభవించమని యిలా దేవుడు అన్యాయంగా రాతలు రాసి తన పనికిని యెంత విచిత్రంగా చిత్రించుకుంటున్నాడు. మీరు నే మున్నంతవరకూ బాధ పడ నవసరం లేదు." అంది.

రాజారావు దీర్ఘంగా నిట్టూర్చాడు: న్యాయం, అన్యాయం భార్యా, కొడుకూ యిద్దరి మధ్య త్రాసులా నిలుచుని వెర్రిగా చూస్తున్నాడు.

* * *

బండి యెక్కుతూ ఒంగి నమస్కారం చేసింది శ్యామల భర్త కాళ్లకి. రాజారావు కళ్లతో ప్రేమని పంపిస్తున్నాడు భార్య పరవరాల్లోకి. రామం చిత్రంగా చూస్తున్నాడు యిదంతా.


"మరి వెడుతున్నా" శ్యామల బండి యెక్కింది. రామం దిక్కు మొహం వేశాడు తండ్రి మొహం చూశాక. ఆ రోజు అన్నపూర్ణని యిలాగే పంపాడు. అందుకే అతని కళ్ళు నీళ్ళు నింపుకున్నాయి. 'మీరు బెంగపెట్టుకోకండి. దేవుడు లేదని నేను అనను. వాడికి దగ్గరగా నేను మీకు దూరం అయివుండ లేను. వాడు వో దారికి వస్తే తప్పకుండా వుత్తరం రాయండి. నేను మీ దగ్గరికి వస్తాను. కాని పక్షంలో మీరు పంపే డబ్బుతో మీ కోసం యెదురుచూస్తూ వుంటాను.' శ్యామల బుగ్గలమీద నీళ్ళు నిలిచాయి.

"అంటే...... అంటే యింక రావా శ్యామూ" రాజారావు గొంతు పెగల్చుకుంటూ అన్నాడు. శ్యామల మౌనంగా బండిలో కూర్చుంది. తరీరంతో కొన్ని రామం తాలూకు గుర్తులూ, రాజారావు తాలూకు ప్రతిబింబం కదులుతూంటే అయోమయంలో రామం రూపానికి బదులుకుని మౌనంగా వుండడంతో తన అర్థాన్ని భర్తకి చూపించలేకపోయిన చీరతో కళ్ళు తుడుచుకుంటూ తన జీవితం శుభం కావాలనే కోరుకుంది. రాజారావు కళ్ళు ధారాపాతంగా వర్షిస్తున్నాయి.

రామం చిత్రంగా చూస్తున్నాడు. తన నాన్న, యింత పెద్ద నాన్న. దాని కోసం...... ఏమో ఎందుకో ఏడుస్తున్నాడు. ఈ మాట భరించలేక పోతోంది వాడి మనసు. ఖంగారులో గట్టిగా అరుస్తున్నాడు.

"పిన్ని మళ్ళీ త్వరగా రావాలి...... నాన్నా పిన్నిని అమ్మనండి." అంటూ. శ్యామల పిప్పు మీద కరిచి వచ్చింది. అవును తనకి మంచి రోజులు వున్నాయి ముందు. రాజారావు కళ్ళు ఆనందంగా శ్యామల వైపు పరుగులు తీస్తూంటే చేతులు ప్రేమగా రామంవైపు మళ్ళాయి ●


ఉగాది పండుగకు నవీనమైన పట్టు చీరలు




వివాహాది శుభ కార్యములకు, పండుగ పర్వ దినములకు

★ కాంచీపురం ★ బెనారస్ ★ ధర్మవరం

పట్టు చీరలు మరియు చోలీ పీసులు మావద్ద సరసమైన ధరలకు లభించును

దక్షిణ ఇండియాలో సరిక్రొత్త డిజైనులకు పేరు పొందిన

నల్లి చిన్నస్వామి చెట్టి

పనగల్ పార్కు ఎదురుగ

టి. నగర్ ఫోన్ 444115 & 44411 మద్రాసు-17